# మానవుని ఆత్మ

భాగం - 1

## పాఠము-12



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 12

# మానవ ఆత్మ

## భాగం - 1

**ముఖ్య గమనిక:** ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జేమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిలు గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

ఈ రోజు మనం మానవుని ఆత్మ గూర్చిన ధ్యానమును చేయనైయున్నాము.

**ఆత్మ(SOUL) అనగా నేమి?**

**స్పిరిట్(SPIRIT) అనగా నేమి?**

రెండూ ఒకటేనా మరియు ఒక్కటైయున్నదా, అందరూ ఉపయోగించు విధంగా అంతర మార్పు చేయగలిగేదిగా వుందా?

శాస్త్రవేత్తలు మరియు వివిధ మతస్తులమధ్య ఆత్మను గూర్చిన సాధారణమైన దృష్టి యేమి?

ఈ విషయాన్ని మొదటగా చూద్దాం.

### హిందువులు

ఆత్మ లేదా గాలి అనునది అదృశ్యమైనది మరియు అమరత్వం కల్గినది అని నమ్ముతారు.



ఇది మరణించినప్పుడు శరీరంను విడిచి మరో నూతన శరీరంలోనికి ప్రవేశిస్తుంది అనియు దీనినే **పునర్జన్మ** (మరలా జన్మించడం) అని అంటారు.

ఈ వృత్తాంతం పరిపూర్ణతను పొందుకునే వరకు జరుగుతుందని తరువాత ఆ ఆత్మ తానే **పరమాత్మలో** లేక దేవునిలో కలిసిపోతుందని నమ్మబడుతున్నది.

## ముస్లింలు

వారి అల్లా అనేక ఆత్మలను (ఉర్దూలో రూవ) సృష్టించడానికి వీటిని మాంసశరీరంలో వుంచి తనను గుర్తుచేసుకుంటారో మరియు ఘణపరుస్తారో పరీక్షించుటకు భూమిపైకి పంపాడని నమ్ముతారు.



ఈ ఆత్మలు అన్నియు అదృశ్యమైనవి,అమరత్వం గలవి మరియు నాశనం అగునదికాదు అని ఆ అన్ని ఆత్మలు అల్లాను సేవించి ఘణపరుసస్తుంది అని, విధేయత చూపని ఆత్మలన్నియు హింసాత్మక నిత్య అగ్ని దాజక్ లేక నరకం లో పెట్టబడుదురనియు అచ్చట అన్ని ఆత్మలు నిత్యము హింసించబడును అని నమ్ముతారు.

## బౌద్ధులు

ఆత్మ వున్నదని నమ్ముతారు లేక ఆత్మ అదృశ్యమైనదని మరియు అమరత్వం కల్గియుండునని దాన్నీ జీవిత గురి లేక మోక్షం(నిర్వానా) అని నమ్ముతారు.



## (ఇతర శరీరాలలో ఆత్మ యొక్క పునరున్మపు ప్రక్రియను నుంచి విడుదల అగును)

ఆత్మ అనేక శరీరాలలో ప్రవేశించు జరిగినప్పుడు పుట్టుకల యొక్క ఒక వరుస తరువాత మాత్రమే ఇది వస్తుంది మరియు అనేక జీవితాలు అట్టివి మానవులే కాకుండా జంతువులు, పక్షులు,కీటకాలు,చేపలు మొదలుగునవి కూడా కల్గియుంటాయి.

ఆత్మ అనునది నాశనం అవదు మరియు శరీరాలు మాత్రమే చనిపోతుంది అని వారి నమ్మకం.

ప్రస్తుతం క్రైస్తవులు మరియు అందులోని రెండు వర్గాలను చూద్దాం.

## రోమన్ క్యాతలిక్

ఆత్మను చూడలేము మరియు అమరత్వం గలది అని నమ్ముతారు.మరియు మరణం అయినప్పుడు శరీరాన్ని అది వదిలిపెట్టి తక్షణమే జరుగు న్యాయతీర్పును ఎదుర్కొనుటకు దేవుని యొక్క సింహాసనం ముందు తన జీవం కొరకు వుంటుంది.

( సూచించబడినవాక్యం: ప్రకటన 20:12 — “మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను : ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియల చొప్పన మృతులు తీర్పుపొందిరి.”)

మరియు వారికి పరలోకం కాని నరకం కాని బహుకరించబడుతుంది.ఎందుకంటే అనేకులు పరలోకానికి యోగ్యులు కాదు అందరూ నరకానికి వెళ్ళేంత చెడ్డవారు కారు.వారి నమ్మక మేమనగా పుర్గటరీ అని అనబడే మూడవ స్థలం వుంది కాలమంతా ప్రక్షాళన చేయడం ద్వారా ఆత్మలు పరలోకానికి సిద్దమై తగిన విధంగా అగును అని.

ఇటువంటివి పరిశుద్ధగ్రంథంలో ఆధారం కల్గియుండలేదు

అందువలన ఆత్మలపై నమ్మకం మేమనగా శరీరంలో మరణించిన తర్వాత కూడా అది జీవం కలిగి ఉంటుంది. మరియు సం//లో ప్రత్యేకించబడిన ఒక రోజు ఈ ఆత్మలకు మరియు ఆత్మలకొరకు ప్రార్థించుటకు ఏర్పాటు చేయబడినది.

దీనినే “All souls day” (సమస్త ఆత్మల దినం) అని అంటారు.

ఇది నవంబర్ నెల రెండవ తేదీ ప్రతీ సంవత్సరం జరుగుతుంది.



## ప్రొటెస్టెంట్‌లు

ఆత్మ అనునది అదృశ్యమైన మరియు అమర్త్యము కలిగి నమ్మకం కలిగి యున్నారు. ఈ ఆత్మ మరణంతో నిద్రలోనికి వెళ్ళి న్యాయతీర్పు దినమందు జీవమునకు లేచును అని

ఎందరైతే యేసుని తమ రక్షకుడిగా అంగీకరిస్తారో వారు రక్షింపబడుదురు.



(అపొస్తల కార్యములు 4:12 — “మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశముక్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము..”)

మరియు పరలోకమునకు వెళ్ళుదురు, మిగిలిన వారు నరకంలోనికి, అగ్నిలోనికి నిత్యము హింసింపబడుటకు పోవుదురు అని నమ్ముతారు.

(అనేక ప్రోటెస్టెంట్లు నమ్మునది ఏమనగా ఆత్మలు మరణించిన వెంటనే పరలోకమునకు మరియు నరకమునకు వెళ్తుంది న్యాయతీర్పు పొందుకొని తిరిగి పరలోకమునకు మరియు నరకమునకు తిరిగి వెళ్ళును అని నమ్ముతారు.)

ఈ రోజుల్లో గల మిషనరీల ప్రయత్నాలు కూడా నరకం నుంచి ఆత్మలనురక్షించుట కొరకే.

ఒక ప్రొటెస్టెంట్ అధిపతి కూడా చెప్పినదేమనగా మిలియన్(1000000) పది లక్షల ఆత్మలను కూడా ఒక వేరు శెనగ పొట్టులో పెట్టవచ్చు అని.

బహుశా అతను ఆత్మల అదృశ్యమైనవి మరియు శరీరం లేనివి గనుక స్థలంను ఆక్రమించుకొనదు అని ఉద్దేశ్యం కగి చెప్పుటకు ప్రయత్నిస్తున్నట్లు ఉన్నది.

## శాస్త్రవేత్తలు

ఆత్మను గూర్చిన ఈ మర్మము తప్పక నిజమే అని నమ్ముతారు.దీనిని రుజువు పరచుతకు అనేక ప్రయోగాలు చేసినట్లు కనిపిస్తున్నది.

మరణించనైయున్న వ్యక్తిని గాలి చొరబడని అద్దాలతో బిగించి మూసినప్పుడు మరణించిన సమయంలో అద్దాలు నెరవిడిచింది.అందువలన మరణిమ్చిన సమయంలో శరీరం నుంచి బయటకు వెళ్ళుటకు ఆత్మ అద్దాలను పగలగొట్టుకొని మార్గాన్ని కలుగజేసుకుంది గనుక ఆత్మ అనేది తప్పక వుంది అని నమ్ముతారు.

మరణించనైయున్న వ్యక్తిని గాలి చొరబడని అద్దాలతో బిగించి మూసినప్పుడు మరణించిన సమయంలో అద్దాలు నెరవిడిచింది.అందువలన మరణిమ్చిన సమయంలో శరీరం నుంచి బయటకు వెళ్ళుటకు ఆత్మ అద్దాలను పగలగొట్టుకొని మార్గాన్ని కలుగజేసుకుంది గనుక ఆత్మ అనేది తప్పక వుంది అని నమ్ముతారు.

**కావున మనము చూచునదేమనగా వివిధ మతస్థులు**

**మరియు క్రైస్తవులతో సహా....శస్త్రవేత్తలు కూడ ఆత్మను గూర్చి నమ్మునదేమనగా...**

**1) అదృశ్యమైనది అనగా కంటికి కనిపించనిది**

**2) అమరత్వం కలది అనగా నశనం కానిది.**

**అయితే మానవాత్మను గూర్చి లేఖనాలు ఏమి బోధిస్తున్నది?**

**ప్రస్తుతం మనం చూచిన విధంగానే ఉన్నదా?**



ఈ వాక్యంలో చదువువిధంగా చూద్దాం.

**యెహెజ్కేలు 18:4,20**

**“మనుష్యులందరు నా వశములో ఉన్నారు, తండ్రులేమి కుమారులేమి అందరును నా వశ ములో ఉన్నారు; పాపముచేయువాడెవడో వాడే మరణము నొందును.”**

బ్రమించేటటువంటి బయలుపాటు ఏమనగా

“**పాపముచేయువాడెవడో వాడే <u>మరణము నొందును.</u>**”

ఆ అవునండి! లేఖనం చెప్పునదేమనగా ఆత్మ...మరణిస్తుంది మరియు పాపము చేయు ఆత్మలు...తప్పక మరణించునని.

ఇప్పటికీ అందరూ పాపాత్ములే కావున తప్పక మరణించును.

అన్ని ఆత్మలు తప్పక మరణించును.

కావున ఇందులో వ్రాయబడినది మనం చదువుదాం.

**కీర్తనలు 22:29**

**"భూమిమీద వర్ధిల్లుచున్నవారందరు అన్నపానములు పుచ్చుకొనుచు నమస్కారము చేసెదరుతమ ప్రాణము(SOUL) కాపాడుకొనలేక మంటిపాలగువారందరు ఆయన సన్నిధిని మోకరించెదరు."**

అవును! మరణాన్నీ సమస్త మానవులలో ఏ ఆత్మలు కూడా తప్పించుకొనదు అనగా అన్ని ఆత్మలు మరణించును.

అవును! శరీరం మాత్రం మరణించదు కాని ఆత్మ కూడా మరణిస్తుంది!

ఇదే మనకు బైబిల్ బోధించునదిగా వుంది.




ఆశ్చర్యపడుతున్నారా???

ఆత్మ యొక్క ఈ మరణము లేక నాశనమును ఇంకను **పాత నిబంధన గ్రంథమునందు** - నిర్ధారించబడియున్నది.

వాటిలో కొన్ని వాక్యాలు మాత్రం ఈ విధంగా చదువుదాం.

## కీర్తనలు 33:18, 40:14, 56:12

"వారి ప్రాణమును మరణమునుండి తప్పించుటకును కరవులో వారిని సజీవులనుగా కాపాడుటకును."

"నా ప్రాణము తీయుటకై యత్నించువారు సిగ్గుపడి బొత్తిగా భ్రమసియుందురు గాక నాకు కీడు చేయ గోరువారు వెనుకకు మళ్లింపబడి సిగ్గునొందుదురు గాక. "

"దేవా, నీవు మరణములోనుండి నా ప్రాణము తప్పించియున్నావు నేను జీవపు వెలుగులో దేవుని సన్నిధిని సంచరించు నట్లు జారిపడకుండ నీవు నా పాదములను తప్పించి యున్నావు. "

అవును! ఈ పాత నిబంధన వాక్యాలని మరణం నుంచి మరియు నాశనం నుంచి ఆత్మల యొక్క విడుదలను మరియు రక్షణను గూర్చి మాట్లాడుచున్నది. ప్రస్తుతం ఒకవేల ఆత్మ అనునది అమరత్వం కలిగి మరణించకుండా ఉండగలిగితే ఈ విధంగా వ్యక్తపరచాల్సి ప్రశ్నే లేదు. అనగా ఆత్మలను నాశనం చేయకుండా మరియు మరణంలో ఉంచకుండా రక్షించిన దేవునికి కృతజ్ఞతలు తెలపడం !

అందువలన బైబిల్ లోని పాతనిబంధన గ్రంథంలో చాలా స్పష్టంగా ఉన్నదేమనగా అన్ని ఆత్మలు మరణించును.

క్రొత్త నిబందన గ్రంథపు సమ్మతేంటి? ఆత్మల మరణం గూర్చి బోదిస్తుందా? ఇందులో చదువు విధంగా చూద్దాం

## యాకోబు 5:20, అ.కా. 3:23

"పాపిని వాని తప్పుమార్గము నుండి మళ్లించువాడు మరణమునుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను."

"ఆ ప్రవక్తమాట వినని వాడు(SOUL) ప్రజలలో ఉండకుండ సర్వనాశనమగుననెను."

అవును! ఆత్మ అనునది మరణించగలదు. మరియు నాశనం చెందగలదు అని చాలా స్పష్టంగా పేర్కొనబడినది.

క్రొత్త నిభంధన గ్రంథంలో కూడా ఆత్మల యొక్క నాశనము లేక మరణమును గూర్చి శ్రావ్యంగా బోధించడం కనుగొనబడింది.

**యేసు ఆత్మను గూర్చినది ఏమి?**
**అతను కలువరిలో మరణించినప్పుడు అతని ఆత్మ మరణించినదా?**

దీనికి గల జవాబును ఏసుని సొంత మాటలలోనే చూద్దాం.

**మత్తాయి 26:38**

**“నా ప్రాణము మరణమగునంతగా బహుదుఃఖము పొందుచున్నది;...”**



**యేసు తన ఆత్మ మరణించకుండా ఉంటే ఎందుకు మరణవేదనను గూర్చి మాట్లాడుతున్నాడు?**



అవును! ఎందుకనగా ఏసుని ఆత్మ కూడా మరణిమ్పగలదు. అందుకే అతను ఈ మాటలు మాట్లాడినాడు.

అందుకే ప్రవచనాలలో అతని మరణం గూర్చి చెప్పబడింది. ఈ విధంగా ఇందులో మనం చదువుదాం.

**యెషయ 53:12**

**“...ఏలయనగా మరణము నొందునట్ల అతడు తన ప్రాణమును ధారపోసెను...”**

అవును! యేసు ఆత్మ కూడా మరణించింది. మనం చదువుకున్న విధంగా పాపము చేయు ఆత్మ తన పాపముల వల్ల మరణం చెందును.అయితే యేసు విషయంలో అలా కాదు తన పాపం వల్ల అతను మరణించలేదు కాని లోక పాపం కొరకు మరణించెను.

ఔను, అతని ఆత్మ బలియాగమైన మరణము పొందెను !

**అందువలన మనం చూచునదేమనగా యేసు యొక్క ఆత్మతో సహా అన్ని ఆత్మలు మరణించును అని బైబిల్ బోధిస్తుంది .**

ఇప్పుడు మనం ప్రశ్నించవచ్చు.

**ఆత్మకు రక్తం ఉన్నదా?**




**కొందరు అంటారు, ఇదేమి ప్రశ్న?**

అని ఎందుకనగా శరీరం మాత్రమే రక్తం కలిగి ఉంటుంది. కాని ఆత్మకు ఉండదు. అని సాధారణంగా నమ్ముచున్నారు గనుక !!

ఈ సంగతిని కూడా మనం ఇందులో చదువు విధంగా చూద్దాం.

**యిర్మీయా 2:34**

**"మరియు నిర్దోషులైన దీనుల ప్రాణరక్తము నీ బట్ట చెంగులమీద కనబడుచున్నది;.."**

అవును, బైబిల్ ప్రకారం ఆత్మ రక్తమును కల్గియున్నది !

ఇది బైబిల్ యొక్క మరియొక్క గొప్ప సత్యమునకు తెచ్చునదిగా వుంది !

## అవును! ఆత్మ దృశ్యమైనది అయితే రక్తం కూడా దృశ్యమైనదే !

ఆత్మ గూర్చి మనం మరలా ఇందులో చదువుదాం.

**యెహోషువా 11:11**

**"And they smote all the souls that were therein with the edge of the sword " ( only found in KJV Bible)**

**"ఇశ్రాయేలీయులు దానిలోనున్న ప్రతి వానిని(SOUL) కత్తివాతను హతముచేసిరి. ఎవరును తప్పించుకొనకుండ యెహోషువ వారినందరిని నిర్మూలము చేసెను. అతడు హాసోరును అగ్నితో కాల్చివేసెను."**

అవును! ఆత్మలను కత్తి చేత కూడా నరకవచ్చును !

మీరు ఆశ్చర్యపడుచూ ఒక పెద్ద ప్రశ్న కలిగి వుండవచ్చు -

## నిజానికి ఆత్మ అనగా నేమి?

అని బైబిల్ పరంగా ఆత్మ అనునది...దృశ్యమైనదిగానూ మరియు మరణించదగినదిగాను లేక నాశనం అగునదిగాను వున్నది.

ఈ ప్రశ్నకి సరియైన సమాధానం ఆత్మ సృష్టించిన సృష్టి కర్త అయిన దేవుడు తాను ద్వారా మాత్రమే ఇవ్వదగును.

అతను ఎలా మానవ ఆత్మను సృష్టించాడో దాని వివరాలను మనం చదువుదాం -

**ఆది. 2:7**

**"దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను."**

అవును! ఇచ్చట దేవుడు చాలా చక్కగా <u>ఒక ఆత్మ</u>
<u>యొక్క సృష్టిని</u> గూర్చిన వివరాలను ఇస్తున్నాడు.




**శరీరం ఆత్మ కాదు !**
**వాయువు లేక శ్వాస మాత్రమే ఆత్మ కాదు.**
**రెండును ఒకదానితో ఒకటి <u>కలిసి</u> ఉంటేనే జీవాత్మ అగును.**

నీటిలోని మూలకాల ఉదాహరణ ద్వారా ఈ సంగతి
మనం బాగా అర్థం చేసుకోగలం..




We see

**H (Hydrogen) + O (Oxygen) = $H_2$ O (Water)**

రెండుబాగాల హైడ్రోజన్ ఒక భాగపు ఆక్సిజన్ తో కలిపితే లేక కూడితే ఉత్పన్నమయ్యే ఫలితమే నీళ్లు అంటాం.

హైడ్రోజన్ మాత్రమే లేక ఆక్సిజన్ మాత్రమే నీళ్ళు కాదు

ఇదే విధంగానే మానవుని ఆత్మ యెడల కూడా ఉన్నది..!

శరీరం మాత్రమే ఆత్మ కాదు. లేక శ్వాస(వాయువు) మాత్రమే 'ఆత్మ' కాదు ఇది శరీరం మరియు శ్వాస (వాయువు) రెండు కలయికగా ఉన్నదానిని మాత్రమే ఒక ఆత్మ అని అంటాం.!

జీవమునిచ్చు వాయువు(జీవవాయువు) శరీరం విడిచినట్లు అయితే శరీరం మరలా నిర్జీవంగా అగును మరియు మట్టికి మట్టిపాలు అగును.జీవిమ్పుచున్న ఆత్మ ఇక ఎప్పటికీ ఉండదు.

అందుకే ఆత్మ యొక్క మరణం ను గూర్చి వివరిమ్పబడినది ఇందులో...

**ప్రసంగి 12:7**

**మన్నయి నది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును.**

అవును! ఇది ఆత్మ యొక్క మరణమును గూర్చి వివరిచ్చు చున్నది.

గమనించవలసినదేమనగా దేవుడు ఆదామును సృష్టించినప్పుడు దేవుడు అతనికిచ్చిన జీవపు వాయువు (శ్వాస) ను ఇచ్చట స్పిరిట్ గా సూచించబడింది.

దీనికి ఏమి సంభవించినది అని మనం చదువుదాం.

"ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరలా పోవును"

**వాయువుకి లేక శ్వాసకి కాళ్ళు మరియు చేతులు మరియు రెక్కలు గలవై దేవుని యొద్దకు మరలా ఎగురుకుంటూ వెళ్ళునా..?**

దీనికి జవాబు - కాదు.

**అయితే లేఖనాల అర్థం ఏమి?**

ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాం..

ఇంటిని లీజ్/ఒక ఒప్పందం గడువు (అద్దెకి) తీసుకొను సందర్భంలో లీజు/ఒప్పంద గడువు ముగుసినచో లేక కాలం చెల్లునచో ఈ మాటలు మనం సాధారణంగా వింటుంటాం...

వాస్తవానికి లీజునకు చేతులు లేవు, నడుచుటకు కాళ్ళు లేవు.లేక ఎగురుకుంటూ వెళ్ళుటకు రెక్కలు లేవు..

"ఇప్పటికే లీజ్ ముగిసి ఇంటి ఆయజమానుని చేతికి మరలా వెళ్ళును.!

అనగా దీన్ని యొక్క అర్థం యజమానత్వపు అధికారం మరియు ఆధీనం యజమానునికి మరలా వచ్చును అని

**అధే విధంగా...... వాయువు లేక శ్వాస విషయంలో కూడా జరుగును.**

జీవం కొనసాగుటకు గల శక్తి/అధికారం దీనిని దయచేసిన దేవునికి మాత్రమే మరలా చెందును.

"శ్వాస అంటే వాయువు" అను అర్థమును క్రింది వాక్యమునందు దృవీకరించారు.

**యోబు 27:2**

**"నా ఊపిరి యింకను నాలో పూర్ణముగా ఉండుటనుబట్టియుదేవుని ఆత్మ నా నాసికారంధ్రములలో ఉండుటనుబట్టియు..."**

**ఎంత స్పష్టంగా వుంది!**



ఆత్మ(SOUL) అను పదమునకు

**నెపెష్** (NEPHESH (Hebrew)) **H-7307**

**షుచే** (PSUCHE (Greek)) **G-4151**

వాయువు(SPIRIT) అను పదమునకు

**రువ్వః** (RUWACH(Hebrew)) **H-5315**

**న్యుమా** (PNEUMA(Greek)) **G-5590**



ఇది ఉపయోగ కరమైన సమాచారం ఎందుకనగా బైబిల్ అస్సలు పాతనిబంధన గ్రంథము హెబ్రీ భాషలోనూ మరియు

క్రొత్త నిభంధన గ్రంథము గ్రీకు భాషలోనూ వ్రాయబడినది.!

సృష్టింపబడిన అన్నీ జీవరాసులు శరీరము మరియు శ్వాస కల్గిన వన్నియు ఆత్మలే అనగా...

చేపలు, పక్షులు, జంతువులు కీటకాలు మొదలైనవి.
కావున మనం ఇందులో చదువుతాం.

**ప్రసంగి 3:18-21**

**"కాగా తాము మృగములవంటివారని నరులు తెలిసికొనునట్లును, దేవుడు వారిని విమర్శించునట్లును ఈలాగు జరుగుచున్నదని అను కొంటిని. నరులకు సంభవించునది యేదో అదే, మృగ ములకు సంభవించును; వారికిని వాటికిని కలుగు గతి ఒక్కటే; నరులు చచ్చునట్లు మృగములును చచ్చును; సకల జీవులకు ఒక్కటే ప్రాణము; మృగములకంటె నరుల కేమియు ఎక్కువలేదు; సమస్తమును వ్యర్థము. సమస్తము ఒక్క స్థలమునకే పోవును; సమస్తము మంటిలోనుండి పుట్టెను, సమస్తము మంటికే తిరిగిపోవును. నరుల ఆత్మ పరమున కెక్కిపోవునో లేదో, మృగముల ప్రాణము భూమికి దిగిపోవునో లేదో యెవరికి తెలియును?"**

నరులకు మరియు మృగములకు ప్రాణ వాయువు/శ్వాస వాయువుకు సంబందించి తేడా లేదు.

మార్పు ఎందులో అనగా మనుష్యునికి ఇవ్వబడిన ఉన్నతమైన మేధా సామర్థ్యంలేనే మార్పు వున్నది.

**ఇరువరుకీ శ్వాస వాయువు ఒకే విధము.**



ఎలా అని మీరు అడుగవచ్చు.

ఒక ఉదాహరణ తీసుకుందాం: వివిధ రంగులు మరియు ఆ కృతులు గల 10 జతల టి.వి.లు మనం తీసుకున్నాం అనుకుందాం.

పైకి చూచుటకు అన్నియు  వివిధ రకాలుగా వుంటుంది కానీ దాని లోపల మాత్రం అదే నాలాలు కడ్డీలు వైర్లు మొదలైనవి వుంటుంది మరియొక్క విషయం కూడా అన్నింటిలో సాధారణంగా వుండునది యేమనగా.

**అవి అన్నియు విద్యుత్తు శక్తి క్రియాత్మకం చేయబడును !**

విద్యుత్తు శక్తిని నిలుపు చేసే అన్ని టి.వి లు కూడా క్రియ చేయడం ఆగిపోతుంది.



**ప్రస్తుతం గల ప్రశ్నయేమంటే?**

ఆ టి.వి.లలోనికి వెళ్ళిన విద్యుత్తును ఎవరైనా వేరుచేయగలరా మరియు ఈ విద్యుత్తు ఆ టి.వి.కి చెందినది  అని చెప్పగలమా? కాకపోవచ్చు.

**చెప్పుటకు సాధ్యము కాదు !**

ఎందుకనగా టి.వి.లను పనిచేయనిచ్చు విద్యుతు శక్తి అన్నింటికీ సాధారణంగా వుంటుంది.

గనుక ఇదే సూత్రమే మానవులకును మరియు జంతువుల ఆత్మలకును కూడా పనిచేస్తుంది.

**ఇందులో శ్వాస వాయువు గుర్తింపులో ప్రత్యేకమైన వేరుపాటు లేదు లేక వేరొక్క ఉనికి కలిగియుండలేదు ఎందుకనగా ఇది కేవలం శక్తి నిచ్చుదిగా మరియు శరీరంలో జీవాన్ని నియంత్రించునదిగా వుంది.!**

వాయువు - జీవమునిచ్చు శ్వాస వాయువును గూర్చిన సత్యమును ధ్యనించిన మనం ప్రస్తుతం ఆత్మ....శరీరము యొక్క రెండవ భాగమును గూర్చి ధ్యానించుకుందాం.

ప్రస్తుతం ఈ వాక్యం వైపు వెళ్దాం.

**కీర్తనలు 139:14**

**“నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను నీ కార్యములు ఆశ్చర్యకరములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది. ”**

అవును! మనవుని శరీర నిర్మాణం చూస్తే “భయమును ఆశ్చర్యమును పుట్టుచున్నది”

ఎంతటి ఎముకల యొక్క సముదాయము కండరాలు కణజాలాలు,సిరలు,ధమనులు,నరములు,మరియు అవయవాలు మొదలగునవి !

**మీరు ఎప్పుడైనా ఆశ్చర్యపడినారా ఆదామును దేవుడు ఎలా సృష్టించియుంటాడని? అతనిని ఎలా సృష్టించాడు?**



మట్టితో ఒక బొమ్మను చేసి తరువాత దానిలోకి ప్రాణవాయువును ఊబి ఏదో మాయాజలంగా రూపాంతరం చెందిచినాడా?

**కొందరు ఈ అబద్ధాలను కూడా ఆలోచిస్తూ వుంటారు.**


కాని లేఖన వక్యాలు మరొలా బోధిస్తున్నది.

అది మొదటగా ఆదాము మరియు అతని శరిరాన్ని ఎలా దేవుడు సృష్టించాడో మనకు చెప్పుచున్నది.

దీనిని గూర్చి మనం ఇందులో చదువుదాం-

**యోబు 10:10**

**"ఒకడు పాలుపోసినట్లు నీవు నన్ను పోసితివిగదాజున్నుగడ్డ ఒకడు పేరబెట్టునట్లు నీవు నన్ను పేరబెట్టితివి గదా."**



## దీని యొక్క అర్థమేమి?

ఇది దేవుడు ఎలా ఎముకలను కాలుష్యం ద్రవం ద్వారా మొదటగా అచ్చు పోయడం తయారు చేశారు. మరియు దానిని కావల్సిన ఆకారంలోనికి మలిచాడు.

అవును ఈ రోజుల్లో ఒక భవణం నిర్మాణమును పటిష్టంగా ఉండుటకు దానికి మొదటగా స్థంభాలను ఏ విధంగా నిర్మిస్తామో...

అదే విధంగానే మానవుని తయారుచేసినప్పుడు కూడా మొదటగా ఎముకలను దేవుడు సృష్టించాడు.


తర్వాత దేవుడు ఏం చేశాడు? ఇంకను ముందుకు ఇందులో చదువుదాం-

యోబు 10:11

“చర్మముతోను మాంసముతోను నీవు నన్ను కప్పితివిఎముకలతోను నరములతోను నన్ను సంధించితివి.”

అవును! ఎముకలను సృష్టించిన తర్వాత సులభాంతరంగా కదలించుట కొరకు ఎముకలను నరములతో లేక మాంసముతో అతికించాడు. ఇందులో నుంచి దమనుల మరియు సిరలు జత చేయబడి జీవమును రక్తం ద్వారా లోనికి మరియు బయటకు ప్రవహించుట చేయును.

ఇవన్నియు తర్వాత మాంసముతో మరియు చర్మంతో కప్పబడింది !




ఇది మానవుని యొక్క సృష్టి కథలోని బాహ్య దృష్టి లేక ఆధారం మాత్రమే!

మనం అంతర్భాగాలైన ఊపిరితిత్తులు ఉదరం కాలేయం ప్రేగులు కళ్ళు,చెవులు,మూత్రపిండం,గుండె మొదలగునవి వాటిని గూర్చి వివిధ అవయవాల యొక్క లోతైన కథలను ఇంకా పొందుకోలేదు. దీనిని అది జీవశాస్త్రపు తరగతిగా చేస్తుంది!

ప్రస్తుతం మనం కొంత మానవుని శరీరం యొక్క గణాంకాలు వాస్తవాలను...

క్రింది కనుగొనిన విధంగా తెలుసుకోందాం.



శరీరంలో 206 ఎముకలు ఉన్నవి.

పెద్దది తొడ ఎముక
(FEMUR)


చిన్నది చెవి ఎముక
(COCYX)

చెవి ఎముక 3 మి.మి. లేదా
0.13 ఇంచుల పొడవు.


శరీరం మొత్తాన్ని 20 చదరపు అడుగుల చర్మం కప్పుచున్నది.

శరీరంలో 5 మిలియన్లు దరిదాపుగా వెంట్లుకలు ఉన్నాయి. మరియు
ప్రతి యొక్కటి మూడు సం// కాల వ్యవధి యందు కొలవబడుతుంది.

శరీరంలో 650 కండరాలు వుంది.




శరీరమంతటిలో <u>100 కీళ్ళు</u> వున్నవి.




<u>6000 మైళ్ళ అంత సిరలు,</u> ధమనులు మరియు ప్రక్క కేశ నాళికలు కలవు.

<u>30000/3000 కోట్ల</u> <u>నాడీకణాలు</u> వుంది.

<u>9000 రుచి మొగ్గలు</u> ఉండడం వల్ల వివిధ రకాలైన రుచులను ఆస్వాదిస్తున్నాం.




ఇది ఒక ప్రయోగ శాస్త్ర విభాగం ను ఏర్పాటు చేసి <u>culinary science/మరియు</u> <u>రెస్పిపి(</u>వంటకాలు) అనునదిగా పరిశోదనలు దీనిపై ఏర్పాటు చేయుటకు దారి తీసింది.




చర్మంలో <u>వివిధ అనుభూతులకు</u> అనగా స్పర్శ,వేడి ,చల్లదనం మొదలగు వాటిని గుర్తెగుటకు నాలుగు మిలియన్ల గ్రహకాలు <u>(40 లక్షలు)</u> ఉన్నవి.



శరీర నియంత్రణ యొక్క 
ప్రధాన కార్యాలయము
మెదడును గూర్చి
తెలుసుకొనుటకు వద్దాం.

మెదడులోని సంజ్ఞలు సంకేతాలు
గొప్ప తెలిపోన్ ఎక్స్చేంజ్ వలె వుంది.
ఇది శ్వేత మరియు బూడిద
పదార్థంతో కూర్చిన మిక్కిలి ఇష్టమైన
ఒక కంప్యూటర్ పరికరంగా వుంది.

మెదడు ద్వారా ఒక సెంకండుకి లెక్కలేనన్ని సంగతులు పొందుకోవడం క్రియచేయడం భావించుటకు విభ్రాంతి కలుగుతుంది/బహు ఆశ్చర్యం వేస్తుంది. కేవలం దాని గూర్చి ఆలోచించండి.
అందువలన నిజముగా మనం ఈ వాక్యపు అర్థాలను అర్థం చేసుకోగలం.

"నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును
ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నది"

మరియు ఈ విధంగా చెప్ప లేఖన వాక్యంతో ఇందువలన అంగీకరిస్తాం.

"నీ కార్యములు ఆశ్చర్యకరములు ఆ సంగతి నాకు బాగుగా
తెలిసియున్నది.

అందువలన ఆత్మను గూర్చి సత్యమును చూచి నేర్చుకొనిన మనకు ఆత్మ చావదు. అమరత్వం కలదు అను ఆలోచన ఎచ్చుట నుండి వస్తుంది.

ఆ జవాబును ఇందులో చూద్దాం

**ఆదికాండము 3:4**

"అందుకు సర్పముమీరు చావనే చావరు;"

అవును! ఇది అబద్ధమునకు జనకుడు(సాతాను)

మొట్ట మొదట అబద్ధం దేవుని సత్యానికి వ్యతిరేకంగా పలుకబడినది ఇందులో

**ఆదికాండము 2:16,17**

**"మరియు దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు(ఆత్మ) నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు(ఆత్మ) వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను."**

**అవును! ఆదాము....ఒక 'ఆత్మ' !**

ఒక ఆత్మగా అతని యొక్క మరణం గూర్చిన అపాయమును అతనికి దేవుడుకి తెలియపరుస్తున్నాడు.

దేవుడు ఇలా చెప్పినప్పుడు-"...నిశ్చయముగా చచ్చెదవని..."

అందువలన "నీవు" అనునది ఆదామును ఆత్మను హెచ్చరిక ఆదాము అను ఆత్మకు ఏమనగా నీవు అవిధేయత (లోబడనొల్లకపోతే) చూపిస్తే తరువాత ఆత్మ చనిపోతుంది!!!

**అవును! ఇది ఏదేను తోటలో దేవుని యొక్క సాక్ష్యమైయున్నది!!!**
**ఈ దినమున 99.9% సాతానుని నమ్ముచున్నారు మరియు దేవుని యొక్క సాక్ష్యమును నమ్ముటలేదు.**

ఎందుకు ఇలా ఉన్నారు? ఎందుకంటే దీనికి జవాబును క్రింది వాక్యములో చదువుదాం...

**యెషయా 5:20**

**"కీడు మేలనియు మేలు కీడనియు చెప్పుకొని చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు ఎంచుకొను వారికి శ్రమ. చేదు తీపి అనియు తీపి చేదనియు ఎంచుకొనువారికి శ్రమ."**

అవును! మనం (యోహాను 8:44) వాడు అబద్ధానికి తండ్రి అని చదువబడినట్లుగా వాడు వెలుగును(సత్యాన్ని) చీకటిగాను మరియు చీకటిని (తప్పుడు/అసత్యబోధలను) వెలుగుగాను చేసాడు.

కావున ప్రపంచం ప్రస్తుతం పూర్తిగా చీకటి లేక అసత్యముతో నిండియున్నది ఇందులో మనం చదువు విధంగ...

యెషయా 60:2 - "...చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది కటికచీకటి జనములను కమ్ముచున్నది..."

కానీ మనకు ఆశ్చర్యమేస్తుంది ఎందుకు ఈ లోక ప్రజలు సాతాను యొక్క ఈ అబద్ధాలను తక్షనమే అంగీకరిస్తారని?

ఇది ఎందుకనగా ఈ కారణంచే అని ఇందులో మనం చదువుతాం.

ప్రసంగి 3:11

(Read Only from NIV)

"దేనికాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు; ఆయన శాశ్వతకాల జ్ఞానమును నరుల హృదయమందుంచి యున్నాడుగాని..."

కె.జె.వి. బైబిల్ నందును  మరియు కె.జె.వి బైబిల్ ఆదారిత ఇతర భాషల తర్జుమాలలోనూ ఈ విధంగా వుంది-

"ఆయన శాశ్వతకాల జ్ఞానమును నరుల హృదయమందుంచి యున్నాడు."

కాని చాలా కచ్చితమైన తర్జుమా ఈ హెబ్రీ పదమునకు ఏమనగా శాశ్వతత్వం!

అవును! న్.ఐ.వి లేక గ్రేస్ మినిష్ట్రీస్ నందు ఈ పదము శాశ్వతత్వం బవిష్యత్తును గూర్చిన శాశ్వతమైన నిరీక్షణ మనుష్యుల హృదయములో దేవుడు తానే వుంచాడు కాని సాతాను ఈ నిరీక్షణను పరలోకం లేక నరకం అను వాటి నిరీక్షణను వక్రీకరించి చూపించవలసిన విధంగా చూపించలేదు.మరియు ఇది భూమిపై కాదు అను విధంగా దేవుని యొక్క ప్రణాళిక వుందని మృతుల యొక్క బవిష్యత్తు పునరుత్తమును గూర్చి మరియు భూముపై స్థాపించునదిగా ఉన్న రాజ్యము భూమిపై కాదని వక్రీకరించి చూపించాడు (మత్తయి 6:10).

ఆ వాక్యపు కొనసాగింపును మనం చదివినట్లయితే ఇందులో

ప్రసంగి 3:11 – "...దేవుడు చేయుక్రియలను పరిశీలనగా తెలిసికొనుటకు అది చాలదు."

అవును! ప్రస్తుతం వున్న ప్రజలందరు దేవుని యొక్క వాక్యాల నుంచి దేవుని యొక్క దైవీక ప్రణాళికను గ్రహించుటకు సామర్థ్యం లేనివారుగా ఉన్నారు.సాతాను సులభంగా సత్యమును వక్రీకరించుటకు సమర్థ్యుడు మరియు -

"...చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు..."

కావున ఆత్మ మరణం యొక్క వాస్తమైన స్థితి ఏమి?

దీనికి జవాబును మరలా ఇందులో మనం చదువుతాం-

**ప్రసంగి 9:4**

"బ్రదికి యుండువారితో కలిసి మెలిసియున్నవారికి ఆశ కలదు; చచ్చిన సింహముకంటె బ్రదికియున్న కుక్క మేలు గదా."



దీనికి గల అర్థమేమి?

ఇది మరణానంతరం జీవం లేని తనను తెలుపుతున్నది.

ఒక కుక్కను ఎప్పటికీ బ్రతికివున్న సింహాలలో పోల్చదగనిది శక్తిలోనూ మరియు ఘనతోనూ అలాంటిది సింహముకన్నా మేలని పరిగణించబడింది,

సింహము బ్రతికివున్నప్పుడు శక్తి మరియు ఘణత వుండవచ్చును. కానీ మరణంతో దానికి ఏమీలేదు ఎందుకనగా మరణం అనునది_ _ _


**పూర్తిగా బ్రతుకు లేనితనం!!**

ఇది మరలా చాలా స్పష్టంగా వివరించబడింది.ఇందులో



## ప్రసంగి 9:5,6

"బ్రదికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు; వారిపేరు మరువబడి యున్నది, వారికిక ఏ లాభమును కలుగదు." "వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయపడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు."



అవును! మరణించినవారు యేమియు ఎరుగరు మరియు.....ఏమియు చేయలేదు!

**మరణం తర్వాత "జీవం వుంది" అనియు మరియు తరువాత కక్ష్యలు(పగలు) తీర్చుకొనును. అనియు గల నమ్మకాలు బైబిలు ఆదారితం కానిది మరియు ఇవన్నియు నిజంగా వాస్తవంకాని నమ్మకాలు.**

అన్ని కథలలోనూ మరియు చిత్రాలలోనూ కనబరచు విధంగా మరణించిన ఆత్మలు తానే తిరిగి వచ్చి బ్రతికియున్న వారిపై పగ తీర్చుకోవడం అనునది బైబిలు అనుసారమైన సత్యము కాదు.

దీనిని గూర్చి క్రింది వాక్యములో స్పష్టముగా వ్రాయబడియున్నది-

## ప్రసంగి 9:10

"చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనినైనను నీ శక్తిలోపము లేకుండ చేయుము; నీవు పోవు పాతాళమునందు పనియైనను ఉపాయమైనను తెలివియైనను జ్ఞానమైనను లేదు."

అవును! యే పని లేదు జ్ఞానమైనను లేదు,లేక మనస్సు అయిననూ ఏదియూ సమాదిలో లేదు.

అవును! ఆత్మ మరణించడంతోనే.....ఇక ఎప్పటికీ ఉనికి లేదు.

మరణం తరువాత ఆత్మను గూర్చి పొందుపరచినటువంటి మరియొక్క సంగతిని గూర్చి మనం ఇందులో చదువుతాం.

కీర్తనలు 6:5/115:17

"మరణమైనవారికి నిన్ను గూర్చిన జ్ఞాపకము లేదు పాతాళములో ఎవరు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదురు?"

"మృతులును మౌనస్థితిలోనికి దిగిపోవువారును యెహోవాను స్తుతింపరు."

అవును! మృతులు దేవున్ని స్థుతి చేయనూ లేదు మరియు చేయను కాదు ఎందుకనగా వారు "మౌనస్థితిలోనికి దిగిపొవుదురు" !!

మన రోమన్ క్యాథలిక్ సహోదరులు అందరూ దీనిని ఎరుగనివారుగా మృతులకు పూజించడం/ఆరాధించడంలో మోసపోయారు, ఉదాహరణకు మృతి పొందిన మరియను పూజించిరి.

అనగా మరియు (పరిశుద్ధులు)పునీతులు లాంటి మృతులైన వారందరూ

"మౌనస్థితిలోనికి దిగిపోయారు."



తరువాత మనం మరియొక్క సంగతిని గూర్చి ఇందులో చదువుతాం.

యోబు 7:9,10

"మేఘము విడిపోయి అదృశ్యమగునట్లుపాతాళమునకు దిగిపోయినవాడు మరి ఎప్పుడునురాడు " "అతడు ఇక ఎన్నడును తన యింటికి రాడు అతని స్థలము అతని మరల నెరుగదు."

**అవును! మరణించినవారు తమ ఇండ్లకు మరలాతిరిగిరారు.**


హిందువులు మరియు ముస్లింలు అందరూ ఈ విషయంలో మోసపోతున్నారు. మరియు ఈ అంశం ఎక్కువగా మూఢనమ్మకాలు కల్గియున్నారు మరియు మరణించినవారు తిరిగి వచ్చి తమల్ని బాదిస్తారని వారిని గూర్చి భయపడుతున్నారు!!

అందువలననే మరణించిన వారిని సమాధి చేయుటకు లేక దహనం చేయుటకు మృత దేహాలను శ్మసానానికి లేక అంత్యక్రియ చేయు స్థలమునకు మోసుకొని వెళ్ళునప్పుడు బియ్యపుగింజలను ఆ ఇంటి నుంచి మార్గం వెంబడీ వెదజల్లాతూ పోవు అలవాటు వున్నది.

నమ్మకం ఏమనగా మరణించిన వ్యక్తి యొక్క ఆత్మ ఆ రాత్రి మరలా ఇంటికి తిరిగి రావడానికి ప్రయత్నిస్తుందని వారి నమ్మకం మరియు ఎక్కువ బియ్యపు గింజలను విత్తనాలను వెదజల్లడం వల్ల ఆత్మ వెనుతిరిగి వచ్చునప్పుడు ఆ గింజలన్నిటిని ఏరుకొనుచు సేకరిస్తూ రావడానికి ప్రయత్నిస్తుంది కావున ఇలా అన్నింటినీ సేకరించడం ఎక్కువ సమయం పడుతుంది.

గనుక మరుసటి రోజు ఉదయం వరకు పనిచేస్తుంది ఆపై ఆత్మలు తమ పనితీరుని కొనసాగించుటకు చేయలేనివి చేయకపోతే ఇంటికి రాలేవు కదా అని వారి నమ్మకం మరియు ఆత్మలు రాత్రియందు మాత్రమే క్రియ చేయును అను నమ్మకం కల్గియున్నారు.

కానీ ఏ ఒక్కరు ఈ ప్రశ్న అడుగరు ఆలోచింపరు-


మరుసటి రాత్రికి ఏరుకొనుచూ రాదా? దాని తరువాత రాత్రులు గూర్చిన సంగతి......?

చివరిగా మనం ఇందులో చదువుతాం....

యోబు 14:21

"వారి కుమారులు ఒకవేళ ఘనత వహించినను అదివారికి తెలియకపోవును.

వారు ఒకవేళ అణిగిపోయినను అట్టి గతి వారికిపట్టెనని
వారు గ్రహింపకయుందురు."

**దీని యొక్క అర్థమేమి? లేక దేనిని తెలుపుచున్నది?**

అనేకులు వారి మరణించిన తల్లిదండ్రులను మరియు స్నేహితులను ఈ విధంగా ఆలోచించడంలో మోసపోతున్నారు వీరి పురస్కార వేడుకలలో మరియు ఇతర వేడుకలలో లేక కార్యాలలో పురస్కార గ్రహితలు ఆకాశం వైపు తేరిచూచి మరణించినటువంటి వారి కుటుంబ సభ్యులను ఆ సమయమందే గుర్తుచేసుకొని వారు ప్రత్యక్షంగా వీరిని చూస్తున్నట్లు వీరి ప్రతి నడవడికను గమనిస్తున్నట్లు నమ్మకం కలిగి యుంటారు.

**మరియు అవి ఎంతటి బావోద్వేగ సన్నివేశాలు !!**

మరియు నమ్మకాలు వారు నమ్ముచున్నది సత్యమని బహుగా కన్నీళ్ళు కారుస్తూ సాక్షమిస్తున్నారు.

**కాని బైబిలు భోధిస్తున్నది మనకు.....అలాకాదు !!**

అని సాతాను మానవాలిని "దెయ్యం" ద్వారా మోసపరుస్తున్నాడు.


**"దెయ్యం(GHOSTS)"**

మరియు మరణించిన వారితో మాట్లాడే ఆచరణ ద్వారా ప్రజలను మోసపరుస్తున్నాడు.

కానీ సత్యము ఒకర్ని స్వతంత్రులునుగా చేయును అని ప్రభువు మనకు ఇందులో బోధిస్తున్నారు.

**యొహాను 8:32**

"సత్యమును గ్రహించెదరు , సత్యము....."



అవును! ఈ రోజు మనం ఆత్మను గూర్చిన సత్యమును వాక్యం ద్వారా విన్నాము. వాస్తవానికి అది మనల్ని స్వతంత్రులునుగా చేసెను.

**ఈ రోజు మనం బైబిలు నందు ఆత్మ యొక్క సిద్ధాంతపు భావనను ధ్యానిమ్చియున్నాము.**

కానీ లేఖన వాక్యభాగపు కొన్ని...

**....మరణించిన తరువాత కూడా ఆత్మ బ్రతుకును**

అను ఆలోచన ఇచ్చునదిగా కనబడుతుంది.

రాజైన సౌలు మరణించిన సమూయేలు యొక్క "ఆత్మతో" మాట్లాడుటకు ఒక మంత్రగత్తె వద్దకు వెళ్ళడం (1 సమూయేలు 28:7-19)

పర్వతముపై యేసు దివ్యరూపం/మహిమ రూపం దాల్చి మరణించిన మోషే మరియు ఎలియాల యొక్క "ఆత్మలతో" మాట్లాడుచున్నట్లు కనిపించడం. (మత్తాయి 17:1-3)

సిలువపై యున్నటువంటి ఒక దొంగ అతన్ని "ఆత్మ" వెంటనే పరలోకమునకు వెళ్ళెను అను నమ్మకం వుంది. (లూకా 23:42,43)

ధనవంతుడు మరియు బీద లాజరుల యొక్క కథలో వారి మరణం తరువాత జీవితపు అనుభవాలు. (లూకా 16:19-31)


అవును! ఈ అంశంపై గల ఇవన్నియు కొన్ని "బైబిలు వైరుధ్యాలు".

దీనిని మనం మన యొక్క పార్శ్య అంశమైన ఆత్మ ధ్యానము భాగం — 2లో రానున్న తరగతులలో దీనిని మనం ధ్యానించుకుందాం.

**-ఆమెన్-**



For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: MESSENGERS OF CHRIST  E-mail: thekingdom1_6@yahoo.com




For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845. E-mail: selva_1874@yahoo.co.in